# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)
తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్
డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.

సర్క్యులర్ నెం.14/2018 తేది.11-10-2018

## బతుకమ్మ, దసరా పండుగ మరియు బి.ఎస్.ఎన్.ఎల్. ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలతో ...

కామ్రేడ్,

ది.01-10-2018 నాటికి బి.ఎస్.ఎన్.ఎల్. ఆవిర్భవించి 18 సం॥లు పూర్తి చేసుకుంది. బి.ఎస్.ఎన్.ఎల్.ను ఏ యూనియన్ ఆహ్వానించలేదు. అది ప్రభుత్వ నిర్ణయము. ఎన్ని అడ్డంకులు వచ్చినా బి.ఎస్.ఎన్.ఎల్.కు కేంద్రప్రభుత్వము నుండి ఒక రూపాయి కూడా సహాయము రాలేదు. అందరి సమిష్టి కృషితో మనుగడ సాగిస్తున్నది. ల్యాండ్‌లైన్, బ్రాడ్ బ్యాండ్ కనెక్షన్లు తగ్గటానికి ఉద్యోగులు బాధ్యులు అనడము సరియైనది కాదు. రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో రోడ్లు వెడల్పు చేయటం, మోరీలు కట్టడము వలన మన అండర్ గ్రౌండ్ కేబుల్స్ నామ రూపాలు లేకుండా పోతుంది. అయినా సాధ్యమైనంత వరకు మన కార్మికులు నిబద్ధతతో పని చేస్తు కాపాడుతున్నారు. వారికి ఎన్.ఎఫ్.టి.ఇ. ధన్యవాదములు తెల్పుచున్నది. మొబైల్ సెక్టార్‌లో ఎదురవుతున్న సమస్యలు చాలా భిన్నంగా ఉన్నవి. 'ఫ్రీ" గా ఇస్తు వినియోగదారులను లోబర్చుకొనుటమామూలు విషయమే. అయినా మన వారు ఎండ, వాన, అనకుండా బజారులలో చిన్న చిన్న గుడారాలు వేసుకొని మార్కెటింగ్ చేస్తున్నారు. వారికి కూడా ధన్యవాదములు. ఇంకా దీనిని బలోపేతము చేయటానికి "బి.ఎస్.ఎన్.ఎల్. ఎట్ యువర్ డోర్ స్టెప్" అనే నినాదంతో పని చేయటానికి తేది. 24-09-2018 న మిస్ మేరీ కోమ్ బ్రాండ్ అంబాసిడర్ బి.ఎస్.ఎన్.ఎల్. గారి ద్వారా ఢిల్లీలో ప్రారంభించబడినది. ఈ కార్యక్రమములో శ్రీ అనుపమ శ్రీవాత్సవ సి.ఎం.డి, శ్రీమతి సుజాత.టి"రే" డైరెక్టర్ (హెచ్.ఆర్)గార్లు మరియు అన్ని రాష్ట్రాల సి.జి.ఎం.లు కూడా యున్నారు. అన్ని యూనియన్ల నాయకులు కూడా ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

ప్రస్తుతం బి.ఎస్.ఎన్.ఎల్. లో ఆర్థిక ఇబ్బందులు వచ్చినవి. రాబడి చాలా తగ్గింది. దీనికి ఉద్యోగులు బాధ్యులు కారు. ప్రభుత్వ విధానాలే కారణము. ఏది ఏమైనా బి.ఎస్.ఎన్.ఎల్.ను మరియు ఉద్యోగులను కాపాడుకొనుట మనందరి బాధ్యతగా గుర్తించాలి. బి.ఎస్.ఎన్.ఎల్. బాగుపడాలంటే అనవసరపు ఖర్చులు తగ్గించాలి. పని చేయటానికి కావలసిన వనరులు సమకూర్చుట మేనేజ్‌మెంట్ బాధ్యత. కాలయాపన చేసే సమావేశాలు జరుపరాదు. మొబైల్ రంగంలో ఉద్యోగులకు జాగురుకత కల్పించి, తగినన్ని సిమ్ములు సరఫరా చేయాలి. సాధ్యమైనంత వరకు విద్యుత్, రవాణాలపై ఖర్చులు తగ్గించాలి. ఇవన్నీయూ చేస్తూ రాబడిపెంచడానికి అందరము కృషి చేద్దామని ఈ రోజు ప్రతిన తీసుకుందాము. కొందరు ఎస్.ఎస్.ఎ. అధికారులు అవసరము లేని బదిలీలతో కాలాన్ని వృధా చేయడం మానుకోవాలి. అప్పుడే ఉద్యోగులు అభివృద్ధిపై పట్టు సాధించడానికి ఉపయోగపడ్తుంది. బి.ఎస్.ఎన్.ఎల్.లో క్రొత్తగా చేరుతున్న ఉద్యోగులు, చేరిన ఉద్యోగులకు సరియైన సహాయ సహకారాలు అందించాలి. అదే విధంగా కోట్ల విలువలో నున్న ఆస్తులను కాపాడుకోవాలి.

మారుతున్న పరిస్థితులలో మన పంథా మార్చుకోవాలి. క్రొత్త కొలువులు రావడం లేదు. రోజు రోజుకు పదవి విరమణ పొందిన వారి సంఖ్య పెరుగుతుంది. సంవత్సరాల తరబడి పనిచేస్తున్న క్యాజువల్ లేబర్‌ను రెగ్యులర్ చేయుట లేదు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వారికి కూడా మినిమమ్ వేజెస్ రావడం లేదు. ఈ పరిస్థుతులను అధిగ మించడానికి సరియైన నిర్ణయాలు తీసుకుందాము.

2. ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశము తేది. 20-09-2018న యూనియన్ ఆఫీస్ ఆవరణలో కా॥ జాఫర్ ఉస్సేన్ గారి అధ్యక్షతన జరిగింది. జెండా వందన కార్యక్రమము తర్వాత కా॥ టి. దుర్గారావు జిల్లా కార్యదర్శి ఖమ్మం జిల్లలోని సమస్యలపై వివరాలు ఇచ్చినారు. ముఖ్యంగా మెడికల్ పాలసీలో చాలా మార్పులు తేవాలని సూచించారు. అతిథులను శాలువా, మెమోంటోలతో సత్కరించారు. బ్రాంచి జిల్లా కార్యవర్గ సభ్యులు కూడా మాట్లాడినారు. ముందుగా కా॥ సర్కిల్ కార్యదర్శి మాట్లాడుతూ 3వ పి.ఆర్.సి.పై పూర్తి వివరాలు ఇస్తు ఆల్ ఇండియాలో హెచ్.ఆర్. సమస్యలన్నింటిపై వివరంగా మాట్లాడినారు. కా॥ టి.నరేందర్ రాష్ట్ర అధ్యక్షులు నిర్మాణ సమస్యలపై లోపాలు సవరించుకోవాలని సూచన చేశారు. కా॥ వి.కె. ముత్తు డి.ఎస్. హైదరాబాద్ మరియు ఆల్ ఇండియా ఆహ్వానితలు మాట్లాడుతూ ఎన్.ఎఫ్.టి.ఇ.కి రెండో సారి గుర్తింపు వచ్చిన తర్వాత సాధించిన విజయాల గూర్చి వివరించారు. కా॥ నూర్ మహమ్మద్ సర్కిల్ ఉపాధ్యక్షులు గారు మాట్లాడుతు ఖమ్మం జిల్లాలో ఆర్గనైజేషన్ బలోపేతం చేయటానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కా॥ టి. దుర్గారావు గారి వందన సమర్పణతో సమావేశము ముగిసింది.

3. ట్రాన్స్‌ఫర్ల లొల్లి- రెండు యూనియన్లతో చర్చలు జరిగిన తర్వాత 16-3-2018 న సర్కిల్ ఆఫీస్ బదిలీలపై గైడ్‌లైన్స్ జారీచేసింది. అన్ని జిల్లాలలో సజావుగా జరిగింది. కానీ వరంగల్ పి.జి.ఎం. గారు మాత్రము గత సంవత్సరములాగా సమస్యలను జటిలం చేస్తు వస్తున్నారు. ఏ క్యాడర్లలోనైనా న్యాయబద్ధంగా రావాలసిన బదిలీలను కావాలని అడ్డుకుంటున్నారు. సి.జి.ఎం. గారి దృష్టికి తీసుకువెళ్లాము. ఈ సంవత్సరము జరిగిన బదిలీలలో జరిగిన అన్యాయాలను చెప్పాము. సర్కిల్ ఆఫీసు స్పందించి సరిచేయాలని తేది.18-7-2018 పి.జి.ఎం.వరంగల్ గార్కి సూచించబడినది. అయినా వారి పద్ధతిలో మార్పు లేదు. "కుందేలుకు నాలుగు కాళ్ళుంటాయంటే, కాదు మూడు అంటే ఎవరు చెప్పాలి". పై అధికారులకు అన్ని వివరాలు చెప్పాము. రెండున్నర నెలలు వేచిచూసాము. కావున తేది. 16-10-2018న అన్ని జిల్లా హెడ్ క్వార్టర్స్‌లలో లంచ్ అవర్ డిమానిస్ట్రేషన్లు చేయాలని పిలుపునిస్తున్నాము. ఆ రోజు నల్ల [illegible]

పెట్టుకొనిడ్యూటీ చేయాలి. జిల్లా కార్యదర్శులందరికి విజ్ఞప్తి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుచున్నాను.

డిమాండ్లు- జె.ఇ. క్యాడర్‌లలో 10% రిలాక్సేషన్లు ఇవ్వాలి. రెండవది డిస్ప్లేస్‌మెంట్‌లో వెళ్ళిన వారిని రెండు సంవత్సరముల తర్వాత అభ్యర్థి యూనియన్‌తో సంబంధం లేకుండా వెనుకకు తీసుకురావాలి.

4. తేది.01-10-2018 నుండి 7.6% ఐ.డి.ఎ. పెరిగింది. అంటే 128+7.6% - 135.6% ఐ.డి.ఎ, తేది. 01-10-2018 నుండి వస్తుంది గుర్తించాలి.

5. తెలంగాణ సర్కిల్ నుండి విజయవాడకు బైఫరికేషన్‌లో వెళ్ళిన వారు 3 సం॥లు కాకుండా రెండు సం॥లకు స్వంత ఖర్చుతో బదిలీ కావడానికి ఉత్తర్వులు వచ్చినవి. అదే విధంగా 59 సం॥లు ఉన్న వారు కూడా స్వంత ఖర్చుతో హైదరాబాద్‌కు రావడానికి మార్గం ఏర్పడినది. ఈ ఆర్డర్ రావడానికి సి.హెచ్.క్యూ తీసుకున్న చొరవకు ధన్యవాదములు.

6. 3వ పి.ఆర్.సి./ వేజ్ రివిజన్ -రెండవ వేజ్ రివిజన్ జరిగినప్పుడు తేది. 01-01-2017 నుండి 3వ వేజ్ రివిజన్ జరుగునని చెప్పింది. అదే క్రమంలో జరపడానికి మేనేజ్‌మెంట్ మొదట ముందుకు రాలేదు. అన్ని యూనియన్లు/ అసోసియేషన్లు చాలా ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించినారు. దాని ఫలితంగా 3వ వేజ్ రివిజన్‌పై కమిటీ ఏర్పడి చర్చలు మొదలైనాయి. ఎగ్జిక్యూటీవలకు 15% ఫిట్‌మెంట్‌తో వేజ్ రివిజన్ చేయాలని సంవత్సరం క్రితమే బి.ఎస్.ఎన్.ఎల్. బోర్డు అప్రూ చేసి డి.ఒ.టి.కి పంపించినది. కాని డి.ఒ.టి. నుండి ఇప్పటి వరకు జవాబు లేదు. ప్రస్తుతం నాన్ ఎగ్జిక్యూటివ్స్ 3వ వేజ్ రివిజన్‌పై 7 సమావేశములు జరిగినవి. గుర్తింపు కలిగిన రెండు యూనియన్లు తమ అభిప్రాయాలను ఒక నోటు ద్వారా తేది. 08-8-2018న శ్రీ హెచ్.సి. పంత్, చైర్మన్ గారికి ఇచ్చారు. దీనిపై క్షుణ్ణంగా చర్చలు జరిగినవి. తేది. 10-09-2018న మేనేజ్‌మెంట్ స్కేల్స్‌పై తమ ప్రపోజల్స్‌ను యూనియన్లకు ఇచ్చింది. రెండు యూనియన్లు స్టాగ్నేషన్ ప్రమాదము రాదని గుర్తించిన తర్వాత కూడా వారం రోజులు వేచి చూడాలని ఆలోచించి తేది. 28-09-2018న ఎన్.ఇ.-4, ఎన్.ఇ-5 స్కేళ్ళలో ఉన్న వారికి స్టాగ్నేషన్‌వచ్చే ప్రమాదం ఉందని గ్రహించి మ్యాగ్జిమమ్‌ను పెంచాలని సూచించగా మేనేజ్‌మెంట్ కూడా చూఛాయగా ఆరోజు సరేనని చెప్పింది. కానీ అలవెన్సులపై ముఖ్యంగా హెచ్.ఆర్.ఎ.పై భిన్నాభిప్రాయాలు రావడంతో సమావేశము 9-10-2018కి వాయిదాపడింది. ముందుగా అనుకున్నట్లుగా ఎన్.ఇ-4, ఎన్.ఇ-5లలో స్టాగ్నేషన్ రాదని, తేది. 09-10-2018న జరిగిన సమావేశములో తేట తెల్లంగా మారింది. అంటే ఈ సమావేశములో స్కేల్స్‌పై ఏకాభిప్రాయం వచ్చింది. తర్వాత హెచ్.ఆర్.ఎ. గూర్చి దీర్ఘంగా చర్చలు జరిగినవి. తేది. 01-01-2017 తర్వాత రాబోవు స్కేల్స్‌పై హెచ్.ఆర్.ఎ. పే చేస్తే ఎక్కువగా ఖర్చు రాగలదని మేనేజ్‌మెంట్ చెప్పగా, యూనియన్లు దానిని తిరస్కరించినవి. తిరిగి సుదీర్ఘ చర్చ తర్వాత మేనేజ్‌మెంటు ఈ సమస్యపై పై అధికారులతో మాట్లాడి చెప్తామని చెప్పారు. వారు సరిగా స్పందించినచో వేజ్ అగ్రిమెంటుపై ఒప్పందం కుదురును. కానీ బి.ఎస్.ఎన్.లో ఈ తంతు పూర్తి అయిన తర్వాత కూడా డి.ఓ.టి. ససేమిరా ఒప్పుకోదని సూచనలు వచ్చినవి. అందుకే తేది. 08-10-2018న అన్ని యూనియన్లు అసోసియేషన్లు సమావేశము జరిపి ఆందోళనా కార్యక్రమాన్ని నిర్ణయించారు. తేది. 24-02-2018న గౌ॥ మంత్రిగారు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు కాలేదు. కావున తేది. 29-10-2018న జిల్లా - సర్కిల్ - ఆల్ ఇండియాలో విలేఖరుల సమావేశములు జరుపాలి. అదే విధంగా 30-10-2018న ఒక రోజు ధర్నా చేయాలి. తేది. 14-11-2018న అన్ని హెడ్ క్వార్టర్స్‌లో ర్యాలీలు నిర్వహించి, జి.ఎం., సి.జి.ఎం., సి.ఎం.డి. గార్లకు మెమోరాండంలు ఇవ్వాలని నిర్ణయించారు.

7. తేది. 28-10-2018న ఢిల్లీలోని మాల్వంకర్ హాల్‌లో ఆల్ సెంట్రల్ ట్రేడ్ యూనియన్స్ సమావేశము జరిగినది. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జనవరి 8,9 తేదీలలో దేశవ్యాప్త సమ్మె చేయాలని తెలియజేసినది. కావున దీనిని జయప్రదం చేయాలని కోరుచున్నాము.

8. సర్కిల్ కార్యవర్గ సమావేశములు నవంబర్ 16-11/2018న నిజామాబాద్ పట్టణములో జరుగును.
స్థలము నిజామాబాద్ మున్నూరు కాపు సంఘం, కళ్యాణ మండపం, (ప్రగతి దవాఖానాకు ఎదురుగా).

9. జె.ఇ. (టి.టి.ఎ) ఎల్.ఐ.సి.ఇ. పరీక్ష రివ్యూ జరిగి ఫలితాలు వచ్చినవి. 9,185 ఖాళీలకు 18 వందల మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాగా మొదట 111 మంది అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు. రివ్యూలో 250 అభ్యర్థులు ఉత్తర్ణులైనారు. వారందరికీ శుభాభివందనలు. సిహెచ్.క్యూ యొక్క కృషితో ఈ ఫలితాలు వచ్చినవి. వారికి కూడా ధన్యవాదములు. తిరిగి పరీక్ష పెట్టించుటకు కేంద్ర యూనియన్ చర్యలు చేపట్టింది. అదే విధంగా జె.టి.ఒ. పరీక్ష ఫిబ్రవరి /మార్చ్ 2019లో జరుగునని తెలిసింది. టి.టి. పరీక్షలు నిర్వహించడానికి కూడా కేంద్ర యూనియన్ చర్యలు తీసుకుంటున్నది. జె.ఎ.ఓ. రిక్రూట్‌మెంట్ రూల్స్‌లో కొన్నిమార్పులు చేస్తూ విడుదల కాగలవని తెలిసింది.

ఉద్యమాభివందనములతో...

(ఎ.రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.

**ఎన్.ఎఫ్.టి.ఇ. - జిందాబాద్ / కార్మికుల ఐక్యత - వర్ధిల్లాలి / బి.ఎస్.ఎన్.ఎల్. లాంగ్ లీవ్**